# లోతు తెలియని ఆదర్శం

సి.వి. సర్వేశ్వరశర్మ, చావలి.వి.సి. సుబ్బలక్ష్మి

'ర్, రవిశంకర్ ఫిజిక్స్ అబ్జర్వేషన్ ఏంచేందుకు ఫిజిక్సు డిపార్టుమెంటు స్టాఫ్ పె దగ్గరకు వెళ్లారు. లెక్చరర్స్ ఎవరి కబుర్ల 'వుడిలో వారున్నారు. గజపతిరావు కొంచెం ్గా చెప్పడం మొదలుపెట్టాడు.

మొన్న ఆదివారం ఏం జరిగిందో తెలుసా?'

్టాఫ్ రూంలో లెక్చరర్స్ ఆసక్తిగా వినడానికి హరయ్యారు.

తణుకు వెడదామని బయలుదేరాను. కావలసిన ంగా ప్రయాణం మప్పుకోవచ్చునని స్కూటర్ ద బయలుదేరాను. పది గంటల భోజనం చెం కునుకు పట్టిస్తుందేమోనన్న భయం పోలేదు. అయితే అర్జంటుగా వెళ్లాలి. ఎండ ్రుమనిపిస్తోంది."

గజపతిరావు పద్ధతి అంతా తమాషా. అసలు ,యం ఒక పట్టాన చెప్పడు. ఇతరులలో బాగా కూహలం కల్గిస్తాడు. గజపతిరావు ఇంకా ఏమి 'ట్లాడతాడో విందామనిపించేటట్లు సాగిస్తాడు 'టలు. కిశోర్, రవిశంకర్ గుమ్మం దగ్గర ,పోయారు. గజపతిరావు మాటలు వింటున్నారు. ఏ పని ప్రస్తుతం లెక్చరర్ చూసే మూడ్‌లో ండరని అనుకున్నారు.

'పలివెల, ఈతకోట మీదుగా సిద్ధాంతం గోదావరి డ్జికి దగ్గర త్రోవ ఉందని స్కూటర్ అటుగా ళ్లించాను' గజపతిరావు అన్నాడు.

'రోడ్డు బాగుండదేమో?' ఒక లెక్చరర్ మధ్యలో డిగాడు.

'బాగుండదు కాని కొత్తపేట, రావులపాలెం ాదుగా వెళ్తే దూరం చాలా ఎక్కువ. పైగా కొంత ారం ఈ మార్గంలో చెట్ల నీడ ఉంటుంది' జపతిరావు చెబుతున్నాడు.

'బెల్లు అయ్యిందంటే క్లాసులకు వెళ్ళాలి. ప్పేదేదో త్వరగా చెప్పండి' కొత్తగా చేరిన కుర్ర ాష్టారు కంగారు పెట్టాడు.

"పలివెల దాటాను. ఎండ ఎక్కువగా ఉంది. ్కూటర్ వేగంగా లాగిస్తున్నాను. దుమ్ము బాగా ేస్తోంది. రోడ్డు మీద పొడవునా దాదాపు ఎవరూ ేరు. అంటే మానవ సంచారం లేదు."

"పాము ఏదైనా రోడ్డు మీద అడ్డం వచ్చిందా?" ుర్రమాష్టారు అడిగాడు. అదొక జోక్ నుకున్నాడు.

"కాదు. ఆశ్చర్యపోతారు. ఒంటరిగా వెడుతున్న ఒకామె కన్పించింది" కుర్రమాష్టారు షాక్ తిన్నాడు. కిశోర్, రవిశంకర్‌లు జాగ్రత్తగా చెవి అప్పగించి వింటున్నారు.

"అప్పుడేం చేశారు?" కొద్ది నెలల్లో రిటైర్ కాబోతున్న వెంకట్రావు మాష్టారు అడిగారు.

"ఏం చేస్తాను. మీరేం చేస్తారో నేనూ అదే చేశాను" గజపతిరావు అన్నాడు.

"నేను ఏం చేస్తాను! ....." వెంకట్రావు మాష్టారికి ఏం మాట్లాడాలో తోచలేదు.

"టయిమ్ అయిపోతోంది. ఏం చేశారో త్వరగా చెప్పండి" మరొక నడివయసు సుందరం మాష్టారు అడిగారు.

"స్కూటర్ ఆపాను. ఆమె కేసి చూశాను. ఆమె నాకేసి బెదురుగా చూసింది. నేనొక నిశ్చయానికి వచ్చాను. స్కూటర్ స్టాండ్ వేశాను. వచ్చిన అవకాశం వదులుకోదల్చుకో లేదు."

"అయ్య బాబోయ్! ఏం చేశారేంటి?" తారకం మాష్టారు అడిగారు.

"ఆమెకేసి ప్రేమగా చూశాను. ఆమెలో భయం స్పష్టంగా కన్పిస్తోంది. ఆమె చెయ్యి పట్టుకున్నాను" గజపతిరావు చెబుతున్నాడు.

"ఏమిటి మీరు చెయ్యి పట్టుకున్నారా?" కుర్ర మాష్టారు ఆశ్చర్యంగా అడిగాడు.

ఆమె చెయ్యి వెనుక్కి లాక్కుంది. రోడ్డుకు ముందూ వెనకా కనుచూపు మేరలో ఎక్కడా ఎవరూ లేరు. ఆలోచించాను. ఎవరూ లేరు. నా స్కూటర్ ఎక్కు. ఫరవాలేదు. అనునయంగా చెప్పాను.

ఆమె వినలేదు. బలవంతం చేశాను. చివరకు ఆమె ఒప్పుకుంది" గజపతిరావు అన్నాడు.

"మీ స్కూటర్ మీద ఆమె ఎక్కేసిందా?" కుర్ర మాష్టారు అడిగాడు. "ఎక్కింది. స్కూటర్ మీద మేము ఇద్దరం బయలుదేరాం."

గంట కొట్టాడు. క్లాసులకు వెళ్ళే లెక్చరర్స్ వెళ్ళిపోయారు. కిశోర్‌కి ఫిజిక్సు మెయిన్ క్లాసుంది. క్లాసుకు వెళ్ళిపోయాడు. రవిశంకర్‌కు కెమిస్ట్రీ క్లాసు. మాష్టారు సెలవు పెట్టారు. క్లాసు కాన్సిల్ అయ్యింది.

* * * *

కిశోర్ బి. యిడి.గా ఉద్యోగంలో చేరాడు. కిశోర్‌కి పెళ్ళీడు వచ్చేసింది. అయితే లైన్ క్లియర్ కాలేదు. కిశోర్ అన్న బి. కాం. పాసయ్యాడు. ఉద్యోగం వస్తే గాని పెళ్ళి చెయ్యరు. సొంత ఊరి నుండి ఉద్యోగపు టూరు వెళ్ళేందుకు ఇంట్లో అందర్నీ ఒప్పించి స్కూటర్ కొనిపించాడు.

కిశోర్‌కి స్కూటర్ అంటే ప్రాణం. స్కూటర్ కొత్తది. కొత్త పెళ్ళికూతురు వస్తే ఆమెతో దాని మీద తన స్నేహితులను గమనించనట్లు ఫోజు పెట్టి వాళ్ల మధ్య నుండి వెళ్ళాలి. ఇది కిశోర్ కోరిక.

కిశోర్ పని చేస్తున్న పాఠశాలలో జయచంద్రిక అనే టీచరు కొత్తగా జాయిన్ అయ్యింది. ఆమె ఎంతో అందంగా ఉంది.

జయచంద్రిక చాలా తెలివైనది. అందరితోనూ చాలా జాగ్రత్తగా మసలుతుంది. ఎవ్వరిని నొప్పించదు. సాగరిక మరొక టీచరు. సాగరిక కూడా చాలా బాగుంటుంది. కాకపోతే ఆమెకు కాళ్ళు అవకరంగా ఉంటాయి. చెప్పులు తొడుక్కునేందుకు వీలుగా ఉండవు పాదాలు.

కిశోర్ అవకాశం దొరికినపుడు జయచంద్రికతో మాట్లాడడానికి ఆరాట పడతాడు. జయచంద్రిక చిరునవ్వు అతనికి ఎంతో ఇష్టం.

మధ్యాహ్నం స్కూలు విడచిన తరువాత టీచర్సు అందరూ కలసి టీ పెట్టుకునే వారు. ఆ పల్లెటూళ్లో మంచిగా టీ తయారు చేయగల హోటల్ లేకపోవడం వల్ల టీచర్సుకు ఈ కార్యక్రమం అనివార్యం అయ్యింది.

ఆ పాఠశాలలో పని చేసే టీచర్సు చాలా కలిసికట్టుగా ఉంటారు. టీచర్సులో కిశోర్‌కి స్కూటర్ ఉంది. ఒక శనివారం పాఠశాల అయిపోయిన తరువాత పాఠశాల గ్రౌండులో విద్యార్థులతో కిశోర్ కాసేపు బంతి ఆట ఆడాడు.

నూతి దగ్గరకు వెళ్ళి సబ్బుతో శుభ్రంగా ముఖం రుద్దుకుని స్కూటర్‌లో ఉన్న టాయిలెట్ సామాను తీసుకుని బ్రష్ అప్ అయ్యాడు. ఇంటికి వెడదామని బయలుదేరాడు. సాయంత్రం అయిదున్నర గంటలయింది.

రోడ్డు తిరుగుతూంటే బస్సు స్టాప్‌లో జయచంద్రిక కూర్చుని ఉంది. ఆగాడు. 'బస్సు కోసమా?' అడిగాడు. అవునన్నట్లు తలూపింది. 'మీ ఊరు వెడుతున్నారా?" అవునన్నట్లు తలూపింది. 'బస్సు వచ్చే టయిమ్ అయ్యిందా?' తెలీదన్నట్లు పెదవి విరచింది. ఇదే మంచి అదను. లోపలి మాట అన్నాడు.

"మీకు అభ్యంతరం లేకపోతే స్కూటర్ మీద తీసుకు వెడతాను" గొంతు తడబడింది.

"అబ్బే! ఎందుకండి. మీకు శ్రమ" జయచంద్రిక అంది.

"ఎంత మాట. నాకు శ్రమ లేదు. మీవంటి ఫ్రండ్స్‌కు సహాయం చేయడం కన్నా గొప్ప పనులు మేము ఏం చేయగలం" ఏదో గబగబా అనేశాడు.

ఆమె లేచి నుంచుంది. సంచీని పట్టుకుంది.

కిశోర్‌కు గాలిలో తేలిపోతున్నట్లనిపించింది. ఇదొక వింత అనుభవం. కలల్లో అనుభవం నిజజీవితంలో జరగబోతోంది.

"రండి. వెనకాల కూర్చోండి. మీ సంచీ ఇలా ఇవ్వండి" కిశోర్ అడ్వాన్సు అయిపోయి అనేశాడు.

ఆమె చక్కగా నవ్వింది. ఆమె కేం తెలుసు ఆ నవ్వు కిశోర్‌కి ఎలా మత్తు తెప్పిస్తోందో.

"సారీ! థాంక్యూ! నాకు బస్సు వచ్చింది" జయచంద్రిక అంది. బస్సు చూశాడు. ఒళ్ళు మండిపోయింది. చేజిక్కిన అవకాశం జారిపోయింది. అనాలోచితంగా చూస్తున్నాడు. జయచంద్రిక బస్సు ఎక్కింది. దుమ్ము లేపుకుంటూ బస్సు వెళ్ళిపోయింది. ముఖం మీద లేచిన దుమ్ము పడింది.

అవకాశం కోసం కిశోర్ ఎదురు చూస్తున్నాడు. తనకి ఎప్పుడూ అవకాశం దొరకటం లేదు. కాని ఫిజిక్సు లెక్చరర్ గజపతిరావు ఇట్టే కొట్టేశాడు మంచి ఛాన్సు. 'ఇదొక ఫీల్డు. అనుభవం ఉండాలి. అవకాశం రావాలి' కిశోర్ సరిపెట్టుకున్నాడు.

సాగరిక చాలా సార్లు పలకరించింది. కాని ఎందుకో సాగరిక పేరు విన్నా, ఆమె ఎదురు పడినా కిశోర్‌కు ఇష్టం ఉండదు.

మార్చి నెల. ఎండలు ముదురుతున్నాయి పదవ తరగతి పరీక్షలు మొదలవుతున్నాయి. సాగరిక, జయచంద్రిక, కిశోర్‌లతో బాటు మరొక నల్గురు టీచర్సును గోదావరి తీరానికి సమీపంలో ఉన్న ఒక గ్రామంలోని పాఠశాలకు ఇన్విజిలేటర్సుగా వేశారు.

ఈ గ్రామం ఉద్యోగపుటూరుకు చాలా దూరం. సాధారణంగా ఇంత దూరం ప్రాంతాలకు వెయ్యరు. ఎక్కడ పొరబాటు జరిగిందో తెలీదు గాని వీరందర్నీ ఆ దూర ప్రాంతంలో ఉన్న గ్రామ పాఠశాలకు పదవ తరగతి పరీక్షలకు వాచర్లుగా వేశారు.

పాఠశాల బస్సు స్టాండుకు కిలో మీటరు దూరంలో ఉంది. మధ్యాహ్నం పదకొండున్నర గంటలకు పరీక్ష మొదలవుతుంది. రెండు గంటలకు పూర్తి అవుతుంది.

ఎవరికి తోచినట్లు వారు తమ మకాం స్థిరపరచుకున్నారు. అందరూ బస్సు స్టాండ్‌కు వెళ్ళి అక్కడ బస్సు ఎక్కుతున్నారు. ఎండ గట్టిగా ఉంది.

పరీక్ష పని పూర్తి అయ్యింది. టీచర్సు మెల్లిగా బస్సు స్టాండుకు బయలుదేరే సన్నాహంలో ఉన్నారు. ఇదే మంచి అవకాశం అనుకుని కిశోర్ జయచంద్రిక దగ్గరకు వెళ్ళాడు.

"ఈ వేళ ఎండ చాలా తీవ్రంగా ఉంది. మిమ్మల్ని బస్సు స్టాండ్ దగ్గర నేను డ్రాప్ చేస్తాను" కిశోర్ అన్నాడు.

జయచంద్రిక తలెత్తి చూసింది. ఏమి చేయాలో, ఏమి జవాబు చెప్పాలో ఆమె ఆలోచిస్తు అన్పించింది కిశోర్‌కి.

"ఎండ కదా! తప్పేమీ ఉండదు. జస్టు ఎ అంతే" మాట్లాడేస్తున్నాడు కిశోర్.

"చూడండి కిశోర్. మీ విశాల హృదయం తెల్సు. మీ వంటి వారి సహకారం ఉంది కాబట లాంటి వారికి చాలా సౌక సమకూరుతున్నాయి" జయచంద్రిక అంది.

జయచంద్రిక ఇచ్చిన సర్టిఫికెట్ తను పొగలడా. తన రొట్టి విరిగి నేతిలో పడింది కోరిక, చిరకాల కోరిక తీరబోతోంది. జయచ మళ్ళీ చెప్పడం మొదలు పెట్టింది.

"మన స్కూలు నుండి వచ్చిన టీచర్సుతో నడచి వస్తాను.


పాపం సాగరిక ఈ ఎండలో నడవాలంటే అవస్థ పడుతోంది. ఆమెకు చాలా ఇబ్బ ఉంది. దయ ఉంచి ఆమెను మీ స్కూటర్ తీసుకు వెళ్ళండి. ప్లీజ్" జయచంద్రిక అంది.

"నా ఉద్దేశ్యం ...." కిశోర్ ఏదో చెప్పబోయాడు

"జయచంద్రిక గారు చెప్పినది బాగుంది. ఆలా కానిచ్చెయ్యండి" మిగతా టీచర్సు పలికారు.

కిశోర్ ఇరకాటంలో పడ్డాడు. సాగరిక అంటే ఇ లేదు. అయినా పది మందిలోనూ తేలిక నట్లవుతుంది. "రండి" సాగరిక కేసి చూసి వ అన్నాడు.

జయచంద్రిక మీద చాలా కోపం వచ్చింది. చేస్తాడు. సాగరిక స్కూటర్ వెనుక సీటు :



# డాక్టర్ సలహాలు



ఎస్. కె. ఎమ్., మాధవనగరం

వయస్సు 22 సంవత్సరములు. నాకు క్షయ ంది. కొన్ని రోజులు మందులు వాడాను. కొంత దగ్గు రాలేదు. మళ్ళీ ఎక్కువగా వస్తోంది. న్, మైబ్యుటాల్ మొదలైన మందులు వాడు ను. వీటిని ఎన్ని రోజులు వాడాలి?

య రోగానికి గాను ఉన్న ఫస్ట్‌లైన్ దులు స్ట్రెప్టోమైసిన్, ఐ. ఎన్. హెచ్., . ఎస్., తయసిటజోన్ క్రమబద్ధంగా త కాలం (కనీసం 18 నెలలు) నప్పుడు రోగం పూర్తిగా నయ తుంది. మధ్యలో వదిలేస్తే ఆ దులు మళ్ళీ పని చేయని పరిస్థితి డవచ్చును. ఆ సందర్భంలో మీరు న సెకండ్ లైన్ మందులు వాడవలసి ్తుంది. మీ రోగ పరిస్థితిని బట్టి పై త్రలు వాడ వలసిన గడువును ్యలు నిర్ణయించ వలసి ఉంటుంది.

మల్., గిద్దలూరు

వయస్సు 20 సంవత్సరములు. నాకు దప్పుడూ అజీర్తి విరోచనాలు అవుతాయి. ఇప్పుడు విరోచనంలో జిగురు పడుతోంది. తిన్నా అరగటం లేదు.

లంలో జిగురు పడటానికి చాలా ణాలు వున్నాయి. వాటిలో ముఖ్య మైనది అమీబియాసిస్. ఈ రోగం ఉన్నదీ, లేనిదీ మల పరీక్ష, సిగ్మాయిడో స్కోపీ అనే పరీక్షల వల్ల నిర్ధారణ అవుతుంది. మల పరీక్ష రెండు, మూడు సార్లు చేయవలసి రావచ్చును.

అల్సరేటివ్ కొలైటిస్ మొదలైన వాటి వల్ల కూడా కఫం పడే అవకాశం ఉంటుంది. దీనిని బేరియం- ఎక్సరేలు వైద్యుల సలహా ప్రకారం తీయించ వలసి వుంటుంది.

రోగ నిర్ధారణకు తగినట్లు మందులు వాడితే మీ అజీర్తి తగ్గుతుంది.

సి. హెచ్. ఎల్. కె., దగ్గులపాలెం

నేను ఒక వస్తువు ముట్టుకుంటే చేయి సబ్బుతో కడుగుతాను. క్రింద ఏదైనా వస్తువు పడితే అది కడిగి వాడతాను. ఇవి అన్నీ ఎందుకు చేస్తానంటే బజారులో కుష్టు రోగులు నడుస్తారు కదా! అంటే భూమిమీద కుష్టురోగ క్రిములు వుంటాయని నా అనుమానం. ఇలా ఒక రోజులో ఎన్నో మార్లు చేతులు కడుగుతాను. అదీకాక కుష్టు రోగుల దగ్గరి డబ్బులు ఎప్పుడో ఒకప్పుడు మన దగ్గరకు వస్తాయి. ఆ డబ్బుల ద్వారా రోగం సంక్రమిస్తుందని నా అనుమానం. నా అనుమానాలు నిజమేనా?

కుష్టురోగ క్రిములు ఒకరి నుండి మరొకరికి ఎలా సంక్రమిస్తాయనేది వైద్య శాస్త్రానికి ఇంత వరకూ అంతు పట్టని విషయం. ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవటం చాలా అవుసరం. అలాగని ప్రతి వస్తువును ముట్టుకొని తర్వాత చేతులు కడుక్కోవలసిన అవసరం లేదు.

ఎ. ఎన్. అర్మూర్

నా వయస్సు 18 సంవత్సరములు. నా ఎత్తు 5 అడుగులు. నాకు ఇంకా పొడుగు ఎదగాలని వున్నది. అందుకు ఏమైనా మాత్రలు, ఇంజక్షన్‌లు వున్నాయా? బుల్ వర్కర్స్ వంటి సాధనాలు వాడుట వలన ప్రయోజనం వుంటుందా?

ఈ సాధనాల వల్ల ఏ ప్రయోజనమూ వుండదు. పొడుగు అనేది ఎముకల ఎదుగుదల మీద ఆధారపడి వుంటుంది. ఈ పెరుగుదల తల్లిదండ్రుల, దగ్గర బంధువుల పొడుగు దృష్ట్యా, సహజంగా శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోనుల పనితనం మీద ఆధారపడి వుంటుంది. బుల్‌వర్కర్ వాడటం వల్ల ఛాతీ కండరాలు పెరిగే అవకాశం వుంటుంది. □

# లోతు తెలియని ఆదర్శం

ప్పుంది. ఆమె నడక చూస్తేనే కిశోర్‌కి కిట్టదు. ా అయిష్టంగా బస్సు స్టాండుకు తీసుకు ్డు.

హలో కిశోర్! ఈవిడ ....." చాలా కాలం తర్వాత ఎకోకుండా రవిశంకర్ బస్సుస్టాండులో కలిశాడు.

హలో! రవిశంకర్" చాలా ఆప్యాయంగా కరించాడు కిశోర్. "పాపం! ఈవిడకు కాళ్ళు కరం. ఎండగా ఉంది. బస్సుస్టాండుకు ాలంటే నడిచి రావాలి. మరో ఏర్పాటు లేదు. మంతా ఈ గ్రామ పాఠశాలకు పదవతరగతి క్షలకు వాచర్లుగా వచ్చాం" కిశోర్ స్పృడుగా ్పాడు.

'కిశోర్! నిన్ను నేను మనసారా అభినందిస్తు ను. నువ్వు నిజంగా గురువుకు తగ్గ శిష్యుడివి. పతిరావు గారి ఆదర్శాలు పుణికి పుచ్చుకున్నావు" శంకర్ అన్నాడు.

రవిశంకర్ ఎద్దేవా చేస్తున్నాడనుకున్నాడు కిశోర్. టల సందర్భంలో ఇద్దరి ప్రయాణం ఒక వైపుకే తేలింది. ఇద్దరూ స్కూటర్ మీద బయలు ారు.

"గజపతిరావుగారి ఆదర్శాలు అంటావేమిటిరా?" ల్లిగా అడిగాడు కిశోర్.

"ఈ రోజున స్కూటర్ మీద నిన్ను చూసినపుడు కు ఏమి జ్ఞాపకం వచ్చిందో తెలుసా?" రవిశంకర్ అన్నాడు.

"తెలీదు" కిశోర్ చెప్పాడు.

"మనం బి. యస్సీ చదివే రోజుల్లో ఒక రోజున ఫిజిక్సు అబ్జర్వేషన్ చూపించడానికి ఫిజిక్సు డిపార్టుమెంటుకు వెళ్ళాం గుర్తుందా?"

"గుర్తు చాలదు. చెప్పు" కావాలనే అబద్ధం చెప్పాడు కిశోర్.

"ఆ రోజున గజపతిరావు స్కూటర్ మీద వెడుతూ తన అనుభవం చెప్పారు. పోనీ అదేనా గుర్తుందా?" మళ్ళీ అడిగాడు.

"అవును ఒకామె కన్పించడం. ఆమెను బలవంతంగా..." కిశోర్ అన్నాడు.

"ఛఛ! అవేం మాటలు. గజపతిరావుగారు చాలా గొప్పవాడు" రవిశంకర్ అన్నాడు.

కిశోర్‌కి అర్థం కాలేదు.

"నాకు పూర్తిగా గుర్తు లేదు. నేను ఆ రోజున పూర్తిగా వినలేదనుకుంటాను" కిశోర్ అన్నాడు.

"ఓ! మైగాడ్! వినకుండానే ఆయన ప్రభావం వల్ల నువ్వు ఇంత మంచి పని చేశావంటే వింటే ఇంకా ఎన్ని గొప్ప పనులు చేస్తావో" రవిశంకర్ మాటలు కిశోర్‌కి చురకల్లా తగులుతున్నాయి.

"విషయం పూర్తిగా చెప్పు" కిశోర్ అన్నాడు.

"ఇది గజపతిరావుగారి టెక్నిక్. ఏం చెప్పినా మనసుకు హత్తుకునేటట్లు చెబుతారు. ఇతరులలో ఆసక్తి కలిగిస్తారు" రవిశంకర్ అన్నాడు.

"అసలు విషయం పూర్తిగా చెప్పు" అడిగాడు.

"గజపతిరావుగారు బలవంతంగా స్కూటర్ మీద ఎక్కించుకుని తీసుకు వెళ్ళిన ఆమె ఎవరో తెలుసా?" రవిశంకర్ అడిగాడు.

"తెలీదు. ఎవరు?" ఆసక్తిగా అడిగాడు.

"ఎనభై ఏళ్ళ ఒక ముదుసలి. కాళ్ళకి చెప్పులు లేవు. ప్రయాణం చేసేందుకు డబ్బు లేదు. ఎవరి గుర్తింపుకు నోచుకోని ఆమెకు సహాయం చేశారు. సమాజంలో వికలాంగులకు, ముసలి వారికి, సహాయం చెయ్యాలని గజపతిరావుగారు చెప్పారు"

రవిశంకర్ ఏమి టేమిటో చెబుతున్నాడు. కిశోర్‌కి వినబడటం లేదు. గజపతిరావుగారి లాంటి ఆదర్శపురుషుడిని తను పూర్తిగా అర్థం చేసుకోలేకపోయినందుకు సిగ్గుపడ్డాడు. సగం సగం విని నిర్ణయాలు తీసుకోవడం ఎంత ప్రమాదమో అన్పించింది.

కిశోర్ మనసులో మరెన్నడూ మరొక స్త్రీతో స్కూటర్ మీద వెళ్ళాలనే కోరిక తలెత్తలేదు. □